క్లుప్తంగా

అయిలాపూర్‌లో నేత్ర వైద్య శిబిరం


శస్త్రచికిత్స కోసం తరలిస్తున్న డాక్టర్లు

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో నేత్ర వేద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 85 మందికి మోతె బిందు శస్త్రచికిత్స కోసం రేకుర్తికి తరలించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగునూరి గంగాధర్ గౌడ్, కార్యదర్శి దీకొండ రాజయ్య, కోశాధికారి అశోక్, జిల్లా లీడర్లు అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, అలిమేలి కిరణ్, కుందారపు మహేందర్, పోల రఘు, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తీర్థస్వామి, భక్తులు

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో శ్రీ సత్యానంద మహర్షి ఆశ్రమం 50వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను సత్యానంద ఆశ్రమాల ఆచార్యులు విశోక తీర్థస్వామి సోమవారం ఆవిష్కరించారు. చింతకుంట గ్రామంలో 1975లో శ్రీ సత్యానంద ఆశ్రమం ఏర్పాటు అయినట్లు గ్రామ భక్తులు పేర్కొన్నారు. 50వ వార్షికోత్సవ వేడుకలు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, దీని కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని, భక్తులు, శిష్యులు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కళావేదిక వద్ద యువశక్తి, కళాశక్తి ఆధ్వర్యంలో నిర్వహించే కళాజాతర వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పదిరోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారులు కోరారు.

చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ నాయకులు

మేడిపల్లి: మండలంలోని పొరుమల్ల గ్రామానికి చెందిన బోడ గంగమణి, కొత్తూరి ప్రకాశ్, కొత్తూరు లక్ష్మికి సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు మాదం వినోద్, మండల కార్యదర్శి పుప్పాల శ్రీధర్, నాయకులు జలపతి, తిరుపతి,మాజిద్, ప్రణయ్, భూమారెడ్డి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి


వెల్లుల్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: పట్టణంలో ఈ నెల 29న నిర్వహించే మహా ధర్నాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రైతు సంఘ నాయకులు కోరారు. మండలంలోని వెల్లుల్ల, రాంలచ్చక్కపేట, జగ్గాసాగర్, బండలింగాపూర్ గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులను కలిసి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మామిడి నారాయణరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మారు మురళీధర్, గూడ పాపన్న, రాజేశ్వర్, నవీన్ తదితరులున్నారు.

29న అఖిలపక్షం మహాధర్నా

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లిలో ఈనెల 29న నిర్వహించే అఖిలపక్షం మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రైతులకు రైతు భరోసా చెల్లించాలని, వరికి బోనస్ ఇవ్వాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మామిడి నారాయణరెడ్డి, పాపన్న, పెద్ద లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల రూరల్/కోరుట్ల/రాయికల్/ధర్మపురి/మల్లాపూర్/కథలాపూర్/సారంగాపూర్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టి వేడుకలు నిర్వహించగా చిన్నారులకు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉట్టి వేడుకల్లో యువత ఆసక్తిగా పాల్గొని ఉట్టిని కొట్టేందుకు పోటీపడ్డారు.


సారంగాపూర్ కేజీబీవీలో కృష్ణాష్టమి వేడుకల్లో టీచర్లు, విద్యార్థినులు



కోరుట్లలో ఉట్టి కొడుతున్న యువకులు


దూలూర్‌లో ఉట్టి కొడుతున్న యువకులు


ధర్మపురిలో ఉట్టి వేడుకలు


మొగిలిపేటలో చిన్నారుల సంబరాలు


బోర్నపల్లిలో గోపికలు, కృష్ణుడి వేషధారణలో

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ప్రయోజనం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మండలానికి చెందిన 82 మందికి సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరు కాగా, చెక్కులను సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన పేదలు వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల/కోరుట్ల రూరల్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజేశం, సీనియర్ నాయకులు చీటి వెంకట్రావు, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, గుడ్ల మనోహర్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, ఎస్.భూమయ్య,కౌన్సిలర్లు బట్టు సునీల్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. మండలంలోని రాఘవపేటలో సోమవారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పథకాలకు కోత పెడుతూ ప్రజలను, రైతులను సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, నాయకులు పాల్గొన్నారు.

సివిల్స్ అభయహస్తం పథకానికి జగిత్యాల యువకుడు


రూ.లక్ష చెక్కును స్వీకరిస్తున్న కళ్యాణ్‌కుమార్

జగిత్యాల: యూపీఎస్సీ ప్రిలిమనరీ పరీక్షల్లో అర్హత సాధించిన జగిత్యాలకు చెందిన అంకం కళ్యాణ్‌కుమార్ రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద రూ.లక్ష ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందుకున్నారు. బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన కళ్యాణ్‌కుమార్ సివిల్స్‌కు ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి, మెయిన్స్‌కు అర్హత సాధించాడు. కళ్యాణ్‌కుమార్ తల్లితండ్రులు దేవేందర్, లావణ్య . దేవేందర్ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్పిన సుధాకర్, అంకం మంగేశ్, చింతల రాజేశం, కోడూరి రాజేంద్రప్రసాద్ తదితరులు అభినందించారు.

బహుజనుల పోరాటయోధుడు సర్దార్ పాపన్న గౌడ్


విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

మల్లాపూర్: బహుజనుల పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని నంది చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహానాయకుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు. గౌడ కులస్తులు అన్నిరంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రంగు రామాగౌడ్, మండల అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆలయానికి అనుబంధంగా సేవా సమితి


ఆలయంలో సేవా సమితి సభ్యులు, అర్చకులు

కోరుట్ల: పట్టణంలోని ప్రాచీన శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత వేణు గోపాల స్వామి ఆలయానికి సాంస్కృతీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీని అనుబంధంగా చేశారు. ఈ మేరకు సోమవారం వేణు గోపాల స్వామి ఆలయంలో సమితీ సభ్యులు మాట్లాడుతూ ఆరేళ్లుగా ఆలయంలో ప్రతీ కార్యక్రమాన్ని సేవా సమితి సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నామని సమితీని ఆలయానికి అనుబంధంగా చేస్తే బాగుంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సేనాపతి ఆచార్య ప్రవీణ్ కుమార్, సాంస్కృతి సేవా సమితి అధ్యక్షుడు విశ్వసాయి తేజ, జీకూరి నరేందర్, శ్రీపతి రోహిత్, చాడ శివ వర్ధన్, సేనాపతి కృష్ణ చంద్ర, కోటగిరి నాగసాయి, సుమంత్,హర్షిత్, మణిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి: అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మేడిపల్లిలో సోమవారం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ రైతును రాజు చేయాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుని రాజుగా చేయాలనే 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తోందన్నారు. ఇప్పటికే 70% వరకు రైతులకు రుణమాఫీ అయిందని, ఇంకా 30% రైతులకు కావల్సిందని, కొన్ని సాంకేతిక సమస్యలతో కాలేదని, త్వరలో అందరికీ రుణమాఫీ అవుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, శ్రీపాతి దామోదర్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


రుణమాఫీ పై అధైర్య పడొద్దు

మల్లాపూర్: రైతులెవరూ.. అధైర్యపడొద్దని, అర్హులైన వారందరికీ రుణమాఫీ జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు మామిడి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో సోమవారం మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులకు రైతులపై ప్రేమ లేదని, కేవలం రాజకీయ ఆరాటమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేశారని, బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఢిల్లీలో రైతుల నిరసన దీక్షలపై ఉక్కుపాదం మోపిందన్నారు. రుణమాఫీపై డ్రామాలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతులను తప్పుదోవ పట్టించకుండా, ప్రజాప్రభుత్వానికి అండగా నిలవాలని బీఆర్‌ఎస్, బీజేపీలకు హితవు పలికారు.

ప్రభుత్వంతో మాట్లాడి బకాయిలు ఇప్పించండి

జగిత్యాలటౌన్: పెండింగులో ఉన్న ఒకేషనల్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఎంటీఎఫ్, ఆర్‌టిఎఫ్ బకాయిలు విడుదల చేయించాలని ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల చేయకపోవడంతో చాలా కళాశాలలు మూత పడ్డాయని తెలిపారు. వ పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేసి విద్యార్థుల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు.


రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ధర్మపురి: రాష్ట్ర స్థాయి కుంగు–పూ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభను చాటారు. కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్స్‌లో ఆదివారం షావోలిన్ కుంగ్–పూ అకాడమీ ఆధ్వర్యంలో రెండో రాష్ట్ర స్థాయి కుంగ్–పూ కరాటే పోటీలు నిర్వహించారు. ధర్మపురికి చెందిన డ్రాగన్ స్వార్డ్ కుంగ్–పూ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభను కనపర్చి పథకాలు సాధించినట్లు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు. అండర్ –10 ఆల్ కలర్ బెల్ట్స్ కటాస్ విభాగంలో మహమ్మద్ హజ్రా సిల్వర్ మెడల్ సాధించగా, హర్షిత్, మహాన్విత్ బ్రాంజ్ మెడల్స్, అండర్ –12 కటాస్ విభాగంలో శ్రీ నివేద్ గోల్డుమెడల్స్ సాధించగా, శ్రేయాంక్, సాయి మనోహర్, అశ్వద్దామ బ్రాంజ్ మెడల్స్, అండర్– 14 బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో అన్వేశ్ గోల్డ్ మెడల్ సాధించగా ప్రణవి, అభిరామ్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్ట్రక్టర్ ప్రవీణ్ విద్యార్థులను అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మెట్‌పల్లి: పట్టణంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం స్థానిక జ్ఞానోదయ డిగ్రీ కళాశాలకు చెందిన 2005–2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారంతా తరలివచ్చారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సాయంత్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం ఉపన్యాసకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు.



పెగడపల్లి: మండలంలో కుక్కల బెడద తీవ్రమైంది. గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కల భయంతో చిన్నలు, పెద్దలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇటీవల మండల కేంద్రంలో ఒకే ఇంటిలో దాడి చేసి గాయపరిచిన ఘటనలు చోటు చేసుకున్నాయి. కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నా.. పట్టించుకోవడం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుని వాటి బారి నుండి రక్షించాలని కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి ఎం. మహేందర్, ఎంపీవో
ఫోన్ నంబర్, 7386716205

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

'కేంద్ర ఏకీకృత పెన్షన్ పథకం సరికాదు'

కోరుట్ల: కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల కోసం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకం సరికాదని దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో చర్చా వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం చందాతో కూడిన పెన్షన్ పథకం రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకుండా 25 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ ఉంటుందని, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం పెన్షన్ ఇస్తామని వెల్లడించటం శోచనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సహాయ అధ్యక్షుడు పి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పబ్బాశివానందం, కార్యదర్శి గంటేడి రాజమోహన్, ఉపాధ్యక్షుడు ఎండీ సైఫొద్దీన్, కోశాధికారి ఎన్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అడిషనల్ క్వాంటమ్ పెన్షన్‌పై ఉత్తర్వులు

జగిత్యాల: తాజాగా పదవీ విరమణ చేసిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అడిషనల్ క్వాంటమ్ పెన్షన్‌పై వివరణ ఉత్తర్వులు జారీ అయినట్లు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. 75 ఏళ్ల వారికి 25 శాతం, 80 ఏళ్ల వారికి 30 శాతం, 85 ఏళ్ల వారికి 40, 90 ఏళ్ల వారికి 50 శాతం, 95 ఏళ్ల వారికి 60 శాతం, 100 ఏళ్ల వారికి బేసిక్‌పై అదనంగా చెల్లిస్తారన్నారు.

సత్యనారాయణకు మద్దతు

జగిత్యాల: రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్యనారాయణకు మద్దతు ఇస్తున్నట్లు జగిత్యాల జిల్లా పోపా అధ్యక్షుడు కొక్కుల రాజేశ్ అన్నారు. జగిత్యాలలోని పోపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పోపా ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర పోపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కరీంనగర్ పోపా అధ్యక్షుడు సత్యనారాయణ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, అందరూ ఆయనకు మద్దతివ్వాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, రాజు, మచ్చ శంకర్, వడ్డెపల్లి శ్రీనివాస్, గూడూరి శ్రావణ్, వీరబత్తిని రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల: క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీల్లో జగిత్యాల క్రీడాకారులు మాన్విత, మణిదీప్, అన్విత రెండు గోల్డ్‌మెడల్స్, కె.లోకేశ్‌పటేల్ సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా వారిని అభినందించి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఈమెడల్స్ సాధించడం జిల్లాకు గర్వకారణమని, మున్ముందు సాధించాలని ఆకాంక్షించారు.
పద్మనాయక కల్యాణ మండపంలో వెల్మ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేశ్ నవరాత్రులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రైతుబజార్‌లో హమాలీలకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో ఉన్న వాకింగ్ ట్రాక్‌కు మరమ్మతులు చేయాలని, హైమాస్ట్ లైట్లు చెడిపోవడం వల్ల రాత్రివేళలో మహిళలకు ఇబ్బందికరంగా ఉందని, వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌కేఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

'రుణ విముక్తి కాదు.. రైతులు అప్పుల పాలు'

మేడిపల్లి: అన్నదాతలకు రాజకీయాలు అంటగట్టడం సరికాదని ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం నాయకులు అన్నారు. భీమారం మండలం దేశాయిపేటలో సోమవారం రైతులతో మాట్లాడుతూ. రుణమాఫీ విషయంలో జరుగుతున్న అన్యాయంపై ఈనెల 29న మేడిపల్లిలో జాతీయ రహదారిపై నిర్వహించ తలపెట్టిన రైతు ధర్నాకు పార్టీలకు అతీతంగా రైతులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతీ రైతుకు రెండు లక్షల వరకు రుణం మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కుటుంబానికి రెండు లక్షలు కాదని.. రుణమున్న ప్రతీ రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని. వెంటనే బేషరతుగా మాఫీ జరగని రైతుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ తీగలు చోరీ

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్‌లో మోటార్ల కరెంట్ తీగలు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. వరదకాల్వ వెంబడి ఇరువైపులా ఉన్న సుమారు 20 మందికి పైగా రైతులకు చెందిన స్టార్టర్ నుంచి మోటార్ వరకు ఉండే కరెంట్ తీగలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. కాపర్ వైర్ కోసం తరచూ తీగలు చోరీ చేస్తున్నారని తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి రూ.5 వేల నుండి 8 వేల నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. తరచూ తీగలను దొంగిలిస్తున్నట్లు తెలిపారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు

సారంగాపూర్: మండలంలోని రంగపేటలో తనపై పెట్టిన కేసును వాపస్ తీసుకోవాలని లేకపోతే చంపుతానని ఓ మహిళను బెదిరించిన వ్యక్తిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం.. రంగపేటకు చెందిన కాంపల్లి రంజిత్ అదే గ్రామానికి చెందిన సైద స్వప్న ఇంటిలోకి ఈ నెల 25న రాత్రి అక్రమంగా ప్రవేశించి తనపై పెట్టిన పాత కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే చంపేస్తానని బెదిరించాడు. ఈ విషయంలో స్వప్న రంజిత్‌పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలు

పెగడపల్లి: మండలంలోని పాఠశాలల అండర్ –14, 17 విద్యార్థులకు ఈ నెల 29,30,31 తేదీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడల్లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. 29వ, తేదీన బాలురకు, 30వ, తేదీన బాలికలకు , 31వ, తేదీన బాలబాలికలకు అథ్లెటిక్స్‌లో ఎంపిక పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ పోటీలకు హాజరయ్యే విద్యార్థులు పుట్టినరోజు, స్టడీ సర్టిఫికెట్స్‌తో జిల్లా పరిషత్ పాఠశాల పెగడపల్లి క్రీడామైదానానికి ఉదయం 9 గంటల లోపు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాల కోసం పీడీ రమేశ్ 9491109138ను సంప్రదించాలని తెలిపారు.